# సమన్వయంతో సేవలు అందించాలి




**విజయనగరం నవభూమి:-** జిల్లాలోని పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులతో అర్థ సంవత్సర నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. డీఐజీతో పాటు కలెక్టర్ బీఆర్ అంబేద్కర్, జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎం.బబిత ముఖ్య అతి?థులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ.. ఇటీవల నమోదవుతున్న గంజాయి, మత్తుపదార్థాల కేసుల్లో విద్యార్థులు అరెస్టు అవుతుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇటువంటి వారిని ప్రాథమిక స్థాయిలో గుర్తించి డి-అడిక్షన్ కేంద్రానికి పంపి అవసరమైన వైద్యం అందించాల న్నారు. 'సాంకేతిక నైపుణ్యాన్ని పోలీసు అధికారులు మెరుగుపరుచు కోవాలి. శివారు ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించాలి. అనధికారికంగా ఎవరైనా ఆయుధాలు కలిగి ఉండడం చట్టరీత్యా నేరం.'అని అన్నారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ.. జిల్లాలో పోలీసుశాఖ చక్కగా పనిచేస్తుందని తెలిపారు. గత ఏడాది పైడిమాంబ ఉత్సవంలో ఎటువంటి అవాంతరాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయంతో పనిచేశారన్నారు. ఈ ఏడాది అదే ఒరవడితో ముందుకు వెళ్లాలని అన్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. త్వరలో జిల్లా పోలీసు శాఖ కు 34 డ్రోన్లు అందిస్తామని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయాధికారి బబిత మాట్లాడుతూ.. మహిళలు బస చేసే వసతి గృహాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. న్యాయస్థానాల్లో ప్రాసిక్యూషన్ వేగవంతంగా పూర్తయ్యే విధంగా చూసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లని నియమించాలని కలెక్టర్‌ను కోరారు. సెప్టెంబరు 13న నిర్వహించనున్న లోక్అదాలత్ కార్యాక్రమం విజయవంతమయ్యే విధంగా చూడాలని పోలీసు అధికారులను కోరారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణకు జిల్లా పోలీ సుశాఖ కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన విజయవంతం చేద్దాం

### భాజపా దెందులూరు మండల కమిటీ ఆధ్వర్యంలో





**దెందులూరు ఆగస్టు 24 నవభూమి :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ సెప్టెంబర్ మూడవ తేదీ ఏలూరు జిల్లాకు రానున్న నేపథ్యంలో పార్టీ జనతా పార్టీ పూర్తిస్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకుందని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ భాజపా కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ, పార్లమెంట్ కన్వీనర్ కాట్నేని కృష్ణ ప్రసాద్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరులోని వీరమాచినేని పుష్ప కళ్యాణమండపంలో దెందులూరు మండలం భాజపాధ్యక్షురాలు చీకటి లక్ష్మీ ప్రసన్న, పూర్వ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు, గాలయగూడెం సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ మందూరి బుజ్జి గోపాల్, ఎస్సీ మోర్చా నాయకులు పింగళి నాగ రామ్మోహన్రావు తదితర నాయకులతో కలిసి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవన్ పర్యటన విజయవంతం చేసేందుకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు పెదవేగి మండలం భాజపా అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు, తోట ఆంజనేయులు, చీకటి ప్రభు చౌదరి, పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.బిజెపి దెందులూరు మండలం ఈరోజు ఉదయం 10 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన సందర్భంగా సన్నాహక కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మా మండల అధ్యక్షురాలు జిల్లా వైస్ ప్రెసిడెంట్ మాజీ మండలాధ్యక్షులు సీనియర్ నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రజక సంఘం జిల్లా నాయకుడు గోవాడ చంటి గుండె నొప్పితో మృతి

### అంతిమయాత్రలో పాల్గొన్న రజక సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు



**దెందులూరు ఆగస్టు 24 నవభూమి. :** రజక సంఘం జిల్లా నాయకుడు రజకుల అభివృద్ధి సంక్షేమం కోసం విశేషంగా సేవలు చేసిన కొవ్వలి గ్రామానికి చెందిన కొవ్వలి గ్రామ రజక సంఘం అధ్యక్షులు గోవాడ సత్యనారాయణ అలియాస్ ( చంటి) గుండె నొప్పితో ఆయన నివాసంలో మృతి చెందారు. ఆయన అంతిమయాత్రలో రజక సంఘం జిల్లా అధ్యక్షులు తో పాటు రజక సంఘం నాయకులు గోవాడ నాగరాజు, గూళ్లపూడి వెంకటేశ్వరరావు తదితరులు అంతిమయాత్రలు పాల్గొని చంటి పార్థివ దేహానికి పూలమాలు వేసే నివాళులర్పించారు. చంటి కుటుంబ సభ్యులు పరామర్శించి సానుభూతి తెలిపారు.కొవ్వలి గ్రామ వాస్తవ్యులు గోవాడ సత్యనారాయణ గారు (గోవాడ చంటి) ఈరోజు రాత్రి మరణిం

# ఎదుటివారికి ఇబ్బంది కలిగించకుండా వినాయక ఉత్సవాలు నిర్వహించుకోవాలి



**దెందులూరు ఆగస్టు 24 నవభూమి:** ఎంతో భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలు మధ్య నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలు వలన ఎదుటి వారికి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగ కూడదని ఆసౌకర్యం కలిగేలాగా శబ్ద కాలుష్యాలు వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు చేయకుండగా ఆనందోత్సవాల, భక్తి భావాలతో నిర్వహించుకోవాలని దెందులూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివాజీ అన్నారు. దెందులూరు మండలంలోని అన్ని గ్రామాల పరిధిలో వినాయక ఉత్సవ కమిటీల వారు పోలీస్ వారి యొక్క అనుమతి ల కొరకు రుసుము లేని సింగిల్ విండో విధానం ద్వారా కమిటీ వారు పోలీసు నుంచి అనుమతి తీసుకుని మాత్రమే మండపాలు వద్ద కమిటీ వారు నిర్వహించవలసిన విషయాలపై జిల్లా జిల్లా ఎస్పీ గారి సూచనలు మరియు ఆదేశాలు పాటించాలని దెందులూరు ఎస్సైశివాజీ అన్నారు. 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నది, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ను ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 32 పోలీస్ అక్ట్ ప్రకారం లేదా 223 బి.ఎన్.ఎస్ సెక్షన్ ప్రకారం ఆరు నెలలు శిక్ష 1000 రూపాయలు ఫైన్ లేదా రెండు కూడా విధించబడతాయని వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు ముందుగా అనుమతిని తీసుకోవాలని, ఉత్సవ విగ్రహాలను రోడ్డుకు అంతరాయం లేకుండా ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని వినాయక చవితి మండపాల వద్ద ఎక్కువ శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఉపయోగించరాదని, స్పీకర్లను ఉదయం 6.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సవ మండపాల వద్ద భక్తుల యొక్క క్యూ లైన్ లను పాటించే విధముగా చూడవలసిన బాధ్యత ఉత్సవ కమిటీ వారిదేనని,ఉత్సవ మండపాలు వద్ద విగ్రహాలకు భద్రతగా కమిటీ సభ్యులు రాత్రులు మండపాలు వద్దనే ఉండాలని వినాయక నిమజ్జనం చేసే సమయాలను మరియు రూట్ మ్యాప్ ను ముందుగా పోలీసు వారికి తెలియ చేయాలి అని, .వినాయక చవితి మండపాల వద్ద ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా వాహనాలను ఒక ప్రక్కగా పార్కింగ్ చేసేలాగా ఏర్పాట్లను చేయాలి అని,.ఉత్సవ మండపాలలో మండే స్వభావం కలిగినటువంటి వాటితో జాగ్రత్తలు తీసుకుంటూ విద్యుత్ అలంకరణల పట్ల తగిన జాగ్రత్తలు వహించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని , ఉత్సవ కమిటీలు ఉత్సవ పందిర్లను ఏర్పాటు చేసుకునే విషయాలలో సంబంధిత అధికారులు యొక్క అనుమతిని పొందాలని, .వినాయక ఉత్సవ మండపాల వద్ద గాని ఊరేగింపులలో గాని బాణసంచాను ఉపయోగించరాదని,.వినాయక నిమజ్జనం సమయంలో ఆశీల డాన్సులను గాని డీజే శబ్దాలు కలిగే వాడుకుని నిరోధించాలని,వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులకు పోలీస్ యంత్రాంగం సహాయ సహకారాలను అందిస్తుందని ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ పోలీస్ డిపార్ట్మెంట్ సూచించే సూచనలు ఆదేశాలను పాటించి ఆనందంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని దెందులూరు ఎస్సై శివాజీ తెలిపారు

# బిజెపి నేత కనుంపల్లి చిరంజీవి రెడ్డికి పెద్దపీట

- 12 కమిటీలకు రాష్ట్ర కన్వీనర్‌గా చిరంజీవి రెడ్డి
- గతంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన వైనం
- గతంలో కర్నూలు ,నంద్యాల తిరుపతి జిల్లాలకు ఇన్చార్జ్
- గత పది సంవత్సరాల నుంచి బిజెపి పార్టీకి విస్తృత సేవలు
- తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో బిజెపి అభ్యర్థుల తరపున ప్రచారం
- కరోనా సమయంలో ప్రజలకు విస్తృత సేవలు
- సిఆర్ఐటి కళాశాలలో పేద విద్యార్థులకు ఉచితంగా చదువులు



**అనంతపురం. ఆగస్టు 23 నవభూమి బ్యూరో:** కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అన్న సామెత ను తరచూ వింటుంటాం. పట్టుదల, కృషి ఉంటే ప్రతి మనిషి ఏదైనా సాధించగలడు. ఆ సామెతను రుజువు చేస్తున్న వ్యక్తి కణంపల్లి చిరంజీవి రెడ్డి అని చెప్పవచ్చు. గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. గతంలో 20 సంవత్సరాల పాటు ఆర్మీలో చిరంజీవి రెడ్డి పనిచేశారు. ఎక్స్ ఆర్మీగా ఉన్న కణంపల్లి చిరంజీవి రెడ్డి సిఆర్ఐటి విద్యాసంస్థను ఏర్పాటుచేసి కొంతమంది వేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారు. సిఆర్ఐటి విద్యాసంస్థ చైర్మెన్గా ఉంటూ, రాజకీయాల్లో కూడా రాణిస్తున్నారు . గత 10 సంవత్సరాల నుంచి బిజెపి పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. చిరంజీవి రెడ్డి బిజెపి పార్టీకి సేవలందిస్తున్న విషయాన్ని గమనించిన బిజెపి పార్టీ ఆయనకు బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా అధిష్టానం నియమించింది. మూడు సంవత్సరాలపాటు బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. అలాగే తిరుపతి, కర్నూలు, నంద్యాల, చిత్తూరు జిల్లాలకు ఇంచార్జ్ గా కూడా పని చేశారు. ఒకపక్క సిఆర్ఐటి విద్యాసంస్థల చైర్మెన్గా ఉంటూ బిజెపిలో యాక్టివ్ గా పనిచేస్తున్న కనుంపల్లి చిరంజీవి రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ రాష్ట్ర లీగల్ సెల్, ఎక్స్ సర్వీస్ మెన్ సెల్ తో పాటు 12 కమిటీలకు ఆయన కన్వీనర్ గా నియమించారు.తనను రాష్ట్ర కన్వీనర్ గా నియమించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, జాతీయ అధ్యక్షులు నడ్డా, బిజెపి దేశ నేతలకు, రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనకు ఈ పదవి రావడానికి సహకరించిన అనంతపురం జిల్లా బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.కనుంపల్లి చిరంజీవి రెడ్డి చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు బిజెపి నేత సిఆర్ఐటి విద్యాసంస్థల చైర్మన్ కణంపల్లి చిరంజీవి రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడు ముందుంటారు. పేద విద్యార్థులకు సిఆర్ఐటి కళాశాలలో ఫీజు రాయితీ ఇస్తున్నారు. అలాగే కరోనా సమయంలో రెండు సంవత్సరాలపాటు అనంతపురం జిల్లాలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో అనంతపురం నగరంలో ప్రతి డివిజన్ కు వెళ్లి ప్రజలకు ఆహార ప్యాకెట్లు ఇవ్వడంతోపాటు వారికి శానిటైజర్లు, మాస్కులు పంపిణీ చేశారు. అలాగే బియ్యం ప్యాకెట్లు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఇలా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కనుంపల్లి చిరంజీవి రెడ్డి చేస్తూ ముందుకు సాగుతున్నారు. సామాజిక దృక్పథం కలిగిన వ్యక్తిగా ప్రజల్లో గుర్తింపు పొందారు.

### ప్రసిద్ధి గాంచిన ఏలూరు తూర్పువీధి

# గంగానమ్మ అమ్మవార్ల జాతరకు రంగం సిద్ధం





**దెందులూరు ఆగస్టు 24 నవభూమి :** ఆదివారం ఉదయం జాతర కమిటీ సభ్యులతో కలిసి "తూర్పువీధి శ్రీ గంగానమ్మ అమ్మవార్ల జాతర ఏ 2025 -26 పోస్టర్ ను ఆవిష్కరించిన ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి),అమ్మవార్ల జాతర సందర్భంగా జరిగే ముఖ్య ఘట్టాల తేదీలను ప్రకటించిన ఏలూరు ఎమ్మెల్యే శ్రీ బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ది 31.10.2025 కార్తీక శుద్ధ దశమి శుక్రవారం ఉదయం 9 గంటల 59 నిమిషాలకు పందిరి రాట వేయుట ముడుపు కట్టుట జరుగును..ది.23.తేదిన మార్గశిర శుద్ధ తదియ ఆదివారం ఉదయం 9:27 నిమిషాలకు అమ్మవార్లను భూమి మీద పాదం మోపే కార్యక్రమం నిర్వహించబడును. 26.తేదీన మార్గశిర శుద్ధ సప్తమి బుధవారం రాత్రి 9 గంటల 29 నిమిషాలకు అమ్మవార్లను మేడలలో ప్రవేశపెట్టే కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడును.ది.25.తేదిన మార్గసుద్ధ సప్తమి ఆదివారం ఉదయం 4గంటల 59 నిమిషాలకు అమ్మవారి జాతర చేయుటకు కుంభం పోయడం ప్రారంభమవుతుంది. 26.తేదిన మార్గసుద్ధ సోమవారం ఉదయం 9గంటల 19 నిమిషాలకు అమ్మవార్లను మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో చిత్ర విచిత్ర వేషధారణలతో బాణాసంచా వెలుగులతో అత్యంత ఘనంగా సాంప్రదాయబద్ధంగా సాగనంపుతూ జాతర కార్యక్రమం నిర్వహించబడునని వంశపారంపర్యముగా ఆలయ నిర్వహణను పర్యవేక్షిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త వంకినేని వారి కుటుంబం ఆధ్వర్యంలో అమ్మవార్ల జాతర ఏర్పాట్లకు ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లు అమ్మవారి జాతర సందర్భంగా ఎలాంటి ఇతర శుభకార్యాలు ప్రజలు జరగకూడదు అనే నియమ నిబంధనల వల్ల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా, వేద పండితులతో చర్చించి అన్ని వర్గాల వారికి సహకరించేలా జాతర తేదీలను రూపొందించటంలో ముఖ్యపాత్ర పోషించిన ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ వంకినేని భాను ప్రకాష్ చౌదరి,జాతర ఘట్టంలో అత్యంత కీలకమైన కుంభం పోసే ఘట్టం మరియు అమ్మవార్లను సాగనంపే కార్యక్రమాలలో పాల్గొనటానికి ఇతర పట్టణాల నుంచి, జిల్లాల నుంచి, రాష్ట్రాల నుంచి దేశ విదేశాల నుంచి సైతం లక్షలాదిగా తరలిరానున్న భక్తులు - జాతరకు సందర్భంగా ఏలూరు ప్రజలు తమ ఇంటి ఆడపడుచును, బంధువులను ఇంటికి పిలిచి సాంప్రదాయబద్ధంగా ఆతిధ్యం ఇవ్వటం ఆనవాయితీగా వస్తుంది - జాతర సందర్భంగా నవంబర్, డిసెంబర్, జనవరి నెలల్లో కోలాహలంగా మారనున్న ఏలూరు నగరంలో అత్యంత వైభవంగా కనుల పండుగ కులమత వర్గ పార్టీలకు అతీతంగా వేలాది మందితో ఈ జాతర కార్యక్రమంలో భక్తులు పాల్గొననున్నారు

### తెలుగుదేశం పార్టీలోనే

# కార్యకర్తలకు అరుదైన గౌరవం

- తెదేపా కార్యకర్తలే కుటుంబ సభ్యులు
- అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు ఎమ్మెల్యే ఏలూరి
- కోటికి పైగా సభ్యత్వాలు టిడిపి సొంతం
- జగన్ విధ్వంశాన్ని పూడుస్తున్న సీఎం చంద్రబాబు







**అనకాపల్లి, ఆగస్టు 24 (నవభూమి):** దేశంలోనే కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీగా తెలుగుదేశం పార్టీ అరుదైన గుర్తింపు పొందిందని , ఇది కార్యకర్తల సంక్షేమంలో ముఖ్య భూమిక పోషిస్తుందని... తెలుగుదేశానికి కార్యకర్తలే కుటుంబ సభ్యులని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆదివారం అనకాపల్లి పార్లమెంట్ సంస్థగత నిర్మాణ సమావేశం పార్లమెంట్ అధ్యక్షులు బత్తుల తాతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి పార్టీ పరిశీలకులుగా ఎమ్మెల్యే ఏలూరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అరుదైన గౌరవం కల్పించే పార్టీ తెలుగుదేశమని, ప్రతి కార్యకర్తకు పార్టీ అనుక్షణం అండగా ఉంటుందన్నారు. "కార్యకర్తలే తెలుగుదేశానికి కుటుంబ సభ్యులు. వారిని గౌరవించడం, ప్రోత్సహించడం పార్టీ యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. కార్యకర్తల గౌరవాన్ని పెంచేందుకే వారికి పదవులు ఇవ్వడం జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు తప్పక ఇస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కోటి మందికి పైగా కార్యకర్తలు చేరడం, పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఆయన అన్నారు. వైసిపి అరాచకాలను ఎదురొడ్డి ప్రజలకు సభాపతి అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి అనిత, సీనియర్ నేతలు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ, దాడి వీరభద్రరావు, చలపతిరావు అండగా నిలిచారని కొనియాడారు. హోంమంత్రి అనిత తెలుగు మహిళా అధ్యక్షురాలుగా మహిళలకు అండగా నిలిచి రక్షణ కవచంగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ దుర్మార్గపు పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించేలా, కార్యకర్తలు నాయకులు అధినేత చంద్రబాబును సీఎంగా చేసేందుకు చేసిన పోరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పార్టీ కోసం సమర్థవంతంగా, అంకితభావంతో, నిస్వార్థంగా కార్యకర్తలు నాయకులు కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భావితరాల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారని, గాడితప్పిన రాష్ట్రాన్ని కేవలం ఏడాదిలోనే అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తున్నట్లు వెల్లడించారు. జగన్ విధ్వంస పాలనతో వెనుకబడిన రాష్ట్రాన్ని పూడ్చి, భావితరాలకు అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌ను అందించేందుకు చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారని ఏలూరి అన్నారు.ఈ కార్యక్రమంలో పరిశీలకులు శ్రీనివాసులు రెడ్డి, దేగల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కాసిం నాయుడు, ఎలమంచి టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, పిల శ్రీనివాసరావు, దాడి వీరభద్రరావు, దళపతిరావు, దాడి రత్నాకర్ రావు, చింతకాయల రాజేష్, గండి వంశీ, కోటిన బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులకు లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సందీప్ పరామర్శ





**దెందులూరు ఆగస్టు 24 నవభూమి:** మాజీ ఏపీ హోమ్ మంత్రి డాక్టర్ తానేటి వనిత ను కొరసాల కన్నబాబు లకు శనివారం ఏపీ లిటిల్ మాజీ డైరెక్టర్ వైఎస్ఆర్సిపి నేత సంఘ సందీప్ వారినివాసంలో పరామర్శించారు ఇటీవల మాజీ హోం మంత్రి డాక్టర్ తానేటువంటి మామయ్య తానేటి బాబురావు మాజీ మంత్రికు రసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ కాలం చేసిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో మాజీ మంత్రులను వారి నివాసంలో పరామర్శించి సంతాపం తెలియజేశారు కాలం చేసిన బాబురావు సత్యనారాయణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సందీప్ వెంట ధర్మాజీగూడెం వైఎస్ఆర్సిపి నాయకులు సొంగ వెంకటేశ్వరరావు సొంగ చినబాబు సింగిరెడ్డిఅశోక్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు






**దెందులూరు ఆగస్టు 24 నవభూమి :** క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలని ముఖ్యంగా నోటి క్యాన్సర్ గర్భకోశ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్లు ఎక్కువగా వస్తుంటాయని వాటిని నిర్ధారించుకునేందుకు విజయవాడ మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సామాజిక సేవా దృక్పథంతో మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బస్సులోనే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే విధంగా గ్రామీణ శివారు ప్రాంతాల్లో సైతం నిర్వహించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని విజయవాడ మణిపాల్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.కృష్ణారావు , శ్రావణ్ కుమార్, దినేష్ రెడ్డి, ధర్మేంద్ర లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా సామాజిక సేవ దృక్పథంతో క్యాన్సర్కు సంబంధించి స్క్రీనింగ్ పరీక్షలు చేసేందుకు తొలి దశలోనే క్యాన్సర్ ను గుర్తించి వైద్య పరీక్షలు వైద్య సేవలను అందిస్తున్నామని మణిపాల్ హాస్పిటల్ యాజమాన్యం, పేదలు మధ్యతరగతి వారికి సైతం అత్యంత ఖరీదైన వైద్యాన్ని అతి తక్కువ ధరకే అందించాలని ఉద్దేశంతో సేవా దృక్పథంతో క్యాన్సర్ కు సంబంధించి బస్ సర్వీసును నిర్వహిస్తున్నారని డాక్టర్ శ్రావణ్ కుమార్, దినేష్ రెడ్డి, ధర్మేంద్ర, డాక్టర్ లు తెలిపారు.

# భాజాపా జిల్లా ఉపాధ్యక్షులుగా గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ ఎంపిక



**దెందులూరు ఆగస్టు 24 నవభూమి :** భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులుగా దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం భాజపా కన్వీనర్ గా ఉన్న గుమ్మడి వెంకట చైతన్యకృష్ణను జిల్లా భాజపా ఉపాధ్యక్షులుగా నియమిస్తూ భారతీయ జనతా పార్టీ నియామక ఉత్తర్వులు అందించింది. ఈ సందర్భంగా నూతన భాజపా ఉపాధ్యక్షులుగా ఎంపికైన గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని మరింతగా క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తారని పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూనే కూటమి విజయవంతానికి తన వంతు పాత్ర నీతి నిజాయితీలతో బాధ్యతగా నిర్వర్తిస్తానని వెంకట చైతన్య కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికైన గుమ్మడి వెంకట చైతన్యకృష్ణకు పలువురు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికి బొకే అందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు ఆగస్టు 24 నవభూమి :** తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు రాష్ట్ర నాయకత్వం కార్యచరణ రూపొందించింది. దీనిలో భాగంగా ఏలూరు జిల్లాలో పార్టీ విస్తృస్థాయి సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి హాజరవడానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవి కుమార్ కి దెందులూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఫైర్ బ్రాండ్ చింతమనేని ప్రభాకర్ కలపర్రు టోల్ ప్లాజా వద్ద మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ , ఆయనతోపాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు నియోజవర్గ అధ్యక్షులు మోత్కూరి నాని బాబు, మండల పార్టీ అధ్యక్షులు మారడాని రవి, నంబూరి నాగరాజు ఈడుపుగంటి అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు



## టంగుటూరి జీవితం భావితరాలకు ఆదర్శం

**విజయనగరం నవభూమి:-** ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం భావితరాలకు ఆదర్శమని కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో టంగుటూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి కలెక్టర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదరికంలో పుట్టి, పూట కూళ్లల్లో పనిచేస్తూ, ఉన్నత విద్యావంతునిగా, పత్రికా సంపాదకునిగా, ప్రజా నాయకుడిగా, స్వాతంత్ర్య సమరయో? దుడిగా, ముఖ్యమంత్రిగా ఎదిగి.. సంపాదించిన దాన్ని ప్రజలకే పంచిపెట్టి పేదవారిగా మరణించిన మహానీయుడు టంగుటూరి అని కొనియాడారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ.. సైమన్ గో బ్యాక్ నినాదంతో బ్రిటీష్ వారికి ఎదురొడ్డి గుండె చూపిన ధైర్యశాలి టంగుటూరి అన్నారు. రైతుల కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టారని, వాటి ఫలాలను రైతులు నేడు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో శ్రీనివాసమూర్తి, కలెక్టరేట్ ఏవో తాడ్డి గోవింద, సీపీవో బాలాజీ, వ్యవసాయాధికారి తారకరామారావు, మార్కెట్ ఫెడ్ డీఎం వెంకటేశ్వరరావు, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దెందులూరు నుంచి భారీగా బయలుదేరి వెళ్లిన జనసేన సైనికులు

### కొఠారు ఆదిశేషు ,లక్ష్మీ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్ళిన జనసైనికులు





**దెందులూరు ఆగస్టు 24 నవభూమి :** జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతున్న నేపథ్యంలో దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఏలూరులోని దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం నుండి వందలాదిమంది పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జనసేన కొఠారు ఆదిశేషు లక్ష్మీల ఆద్వర్యంలో బయలుదేరి వెళ్లారు.జనసేన పార్టీ లిపిఠాపురం నియోజకవర్గం చిత్రాడ లోలి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 12వ ఆవిర్భావ దినోత్సవ సభ జయకేతనంలి కు దెందులూరు నియోజకవర్గం అన్ని మండలాల నుండి మండల నాయకుల ఆధ్వర్యంలో జనసమీకరణ జరుపి దెందులూరు నియోజకవర్గ జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు నాయకత్వంలో భారీగా తరలివెళ్ళిన జనసేన శ్రేణులులి,దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం నుండి కార్లు,బస్సులతో భారీ ర్యాలీగా బయలుదేరగా దెందులూరు జనసేన నాయకురాలు కొఠారు లక్ష్మీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యాలయం ఇంచార్జ్ తిరుపతి వాసుతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు

## ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం



**దెందులూరు ఆగస్టు 24 నవభూమి:** లింగపాలెం మండలం పాచానగరం గ్రామంలో అన్నపునేని శాంతారావుగారి ఆధ్వర్యంలో ఈరోజు గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్నిక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లింగపాలెం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నపనేని శాంతారావు, చింతలపూడి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ కంభం విజయరాజు పాల్గొని లిబాబు షూటి మోసం గ్యారంటీ కరపత్రాన్ని ఆవిష్కరించారులి తధనంతరం గ్రామంలో కటికనేని రఘుబాబు గారిని ఏకీగ్రీవంగా గ్రామ పార్టీ అధ్యక్షులుగా, మరియు కమిటీ సభ్యులు ని ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల వైఎస్సార్సీపీ యూత్ ప్రెసిడెంట్ చిదరాల ప్రసాదు, మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక చవితి పండుగ సందర్భంగా కానుకలను అందజేసిన దిశా

### డి.ఎస్.పి మహబూబ్ బాషా,కాగజ్గర్ రిజ్వాన్



**అనంతపురం ఆగస్టు 24 నవభూమి:** వినాయక చవితి పర్వదినాన్ని ముందుగానే పురస్కరించుకుంటూ అనంత పురం నగరంలో అర్చకులకు వినాయక చవితి కానుకను చంద్రయాన్ సేవా సమితి చంద్రశేఖర్ ఆధ్వరంలో ముఖ్యఅథిథులుగా దిశా డిఎస్పి మహబూబ్ బాషా,జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ పాల్గొని ఆజాద్ నగర్ లో ఉన్న ఆదరణ సేవా హెూమ్ నందు వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా వినాయక చవితి పండుగా జరుపుకోవాలని ఆ విగ్నేశ్వరుడి దయ అందరిమీద ఉండాలని కోరడం జరిగింది ...చంద్రయాన్ సేవా సమితి చంద్రశేఖర్ ఆధ్వరంలో ముస్లింలకు రంజాన్ కు , క్రిస్టియన్లకు క్రిస్మస్ కు అదేవిధంగా హిందువులకు ఉగాది , దసరా మొదలగు పండుగలకు సేవ కార్యక్రమాలు చేస్తారు .ఈ కార్యక్రమంలో గరీబ్ క దర్ద్ జిలాన్ బాషా , ఆదరణ సేవ సంస్థ లాల్ బాషా పాల్గొన్నారు.తమకు వినాయక చవితి కానుకను అందించినందుకు గాను అర్చకులు ఆనందాన్ని వ్యక్తపరిచి అందరూ కులమతాలకతీతంగా వినాయకుని స్మరించాలని కోరడం జరిగినది.



# అవినీతికి కేరాఫ్ అడ్రస్ మెప్మా పిడి ?

- గత 15 ఏళ్లుగా ఒకే చోట బాధ్యతలు నిర్వర్తిస్తున్న పీడీ
- మహిళలకు సంఘాలలో నరకయాతన
- పేదరిక నిర్మూలనే మెప్మా లక్ష్యం
- అయినప్పటికీ చర్యలు ఏవి ?



**అనంతపురం ఆగస్టు 24 నవభూమి బ్యూరో:** మహిళలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయి. ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుంది. ఆ ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. మహిళల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ఒక ప్రభుత్వ శాఖను ఏర్పాటు చేశారు. మహిళల కోసం ప్రతి పట్టణంలో మెప్మా కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా కార్యాలయాన్ని అనంతపురం నగరంలో రెండో రోడ్డులో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందుకు అనుబంధ సంస్థగా అనంతపురం నగరపాలక సంస్థలో మెప్మా కార్యాలయాన్ని ఏర్పాటుచేసి మహిళలకు సేవలు అందిస్తూ మహిళలలో చైతన్యం తీసుకొస్తున్నారు. మెప్మా శాఖకు అనంతపురం ఉమ్మడి జిల్లా పిడిగా బాధ్యతలు వహిస్తున్నారు. అయితే ఆమె అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణానికి చెందిన చెందిన మహిళ.గత 15 సంవత్సరాలుగా అనంతపురం ఉమ్మడి జిల్లా మెప్మా శాఖకు పీడిగా ఉంటూ అనేక అవినీతి అక్రమాలకు పాలపడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందుకు సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయి. ఆమె గత 15 సంవత్సరాల నుంచి పీడిగా ఉంటున్నట్లు సమాచారం. మెప్మా శాఖలో ఆమె ఏవోగా , టీపీఆర్ఓగా, ప్రస్తుతం మెప్మా పీడి గా పనిచేస్తున్నారు. టిపి ఆర్వోగా ఉన్న సమయంలో ఎలాంటి పేపర్ నోటిఫికేషన్ ఇవ్వకుండా డేటా ఎంట్రీ ఉద్యోగాలు భర్తీ చేశారు. అవినీతికి పాల్పడి లక్షలు వసూలు చేసి ఆ పోస్టులు భర్తీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో జనరిక్ మందుల షాపుల లో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు సమాచారం అందుతోంది. మెప్మా ఉమ్మడి జిల్లా అధికారిని అని చెప్పుకుంటూ తాను మాత్రం అవినీతికి పాల్పడలేదని కిందిస్థాయి సిబ్బంది అవినీతికి పాల్పడితే తనకు ఏమి సంబంధమని అని చెప్పుకుంటూ సైలెంట్గా ఆమె మాత్రం అవినీతికి పాల్పడుతూ తనకు ఏమి తెలియనట్లుగా వ్యవహరిస్తోంది. పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం పెద్దపీట మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది. మహిళ సంఘాలను ఏర్పాటు చేసి ఒక్కో గ్రూపులో పదిమంది మహిళా సభ్యులను ఏర్పాటుచేసి ఒక్కో గ్రూపునకు 30 లక్షల నుండి 50 లక్షల వరకు రుణాలు బ్యాంకుల ద్వారా ఇస్తోంది. ఇందులో మహిళా సంఘాల గ్రూపులకు రుణాలు, పావలా వడ్డీ రుణాలు ఇచ్చేటప్పుడు అందుకోసం రికార్డును మైంటైన్ చేయాలి. పుస్తకం రాసిన వారికి డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. ఆర్పి లకు ఆపైన అధికారులకు డబ్బులు ఇవ్వాలంటే 6000 నుండి పదివేల వరకు ఆర్పీలు మహిళా సంఘాల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం . 40 నుండి 50 గ్రూపులకు ఒక ఆర్పి ఉంటారు. ఈ లెక్కన 18 వేల మహిళా గ్రూపులు ఉన్నాయి. ప్రతి ఏడాది మహిళలకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు అలాట్మెంట్ చేస్తారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు బ్యాంకుల ద్వారా రుణాలు ఇస్తున్నారు.







అయినప్పటికీ అధికారులు అవినీతికి పాల్పడుండడంతో లక్ష రూపాయల రుణానికి 10000 రూపాయలు వరకు అధికారులు కాజేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అవినీతిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన వైసిపి మహిళా నేతలు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వైసిపి మహిళా నేతలు గతంలో కలెక్టర్ వినోద్ కుమార్ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. మెప్మాలో భారీగా అవినీతి జరుగుతోందని తమకు సంబంధించిన డ్వాక్రా మహిళలు కూడా అందులో బాధితులేనని వారికి తెలిసిన మరింత అవినీతిని బయట పెట్టడం జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మెప్మాలో జరిగిన అవినీతిని మెప్మా సంస్థ ఎండికి మెయిల్ ద్వారా నివేదించి నేరుగా తాము కలుస్తామని ఆ సంస్థలోని అవినీతిని పూర్తిగా ప్రక్షాళన చేసేవరకు ఉద్యమం ఆగదని తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి మహిళా నేతలుజిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించారు. అందించిన వారిలో వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, మహిళా విభాగం అధికార ప్రతినిధి చేనేత కృష్ణవేణి, జిల్లా కార్యదర్శి భారతి, వైసీపీ మహిళా విభాగం నాయకురాళ్లు లక్ష్మీదేవి, కమలమ్మ, రమీజా, పద్మావతి, ప్రసన్న లక్ష్మి, జయమ్మ, కమలమ్మ, మహేశ్వరి, చంద్రకళ, తలారి ఉష, తదితరులు కలిసి కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు.పలు దినపత్రికలకు అడ్వర్టైజ్మెంట్లు ఇవ్వాలంటూ డబ్బులు వసూలు చేసిన మెప్మా ఉద్యోగులు పలు దినపత్రికలకు అడ్వర్టైజ్మెంట్లు ఇవ్వాలంటూ మెప్మా పిడి వారి సిబ్బంది డబ్బులు వసూలు చేసి కొన్ని పత్రికలకు అడ్వర్టైజ్మెంట్లు ఇచ్చిన ఆధారాలు కూడా ఉన్నాయి. మహిళా సంఘాల లీడర్లు, ఆర్పీలు జిల్లాలోని మహిళా సంఘాల లీడర్లతో సభ్యులతో డబ్బులు వసూలు చేసినట్లు ఆధారాలు ఉన్నాయి. మహిళా సంఘాల సభ్యులను మెప్మా ఉద్యోగులు డబ్బులు అడిగినట్లు ఫోన్లో రికార్డు అయిన ఆధారాలు ఉన్నట్లు సమాచారం అందుతోంది.

### రూ. 4 లక్షల నగదు దోపిడికి పాల్పడిన కేసును

# ఛేదించిన వేటపాలెం పోలీసులు

- కేసు వివరాలను వెల్లడించిన చీరాల డీఎస్పీ ఏమ్.డి.మోయిన్





**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం లోని వేటపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో తాకట్టులో ఉన్న బంగారాన్ని విక్రయిస్తామని మోసపూరితంగా విజయవాడకు చెందిన బంగారపు వ్యాపారిని పిలిపించి అతనిపై దాడికి పాల్పడి, చంపుతామని బెదిరించి నాలుగు లక్షల రూపాయల నగదును దోపిడి చేసిన నిందితులను వేటపాలెం పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం వేటపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముద్దాయిల అరెస్టుకు సంబంధించిన వివరాలను చీరాల డిఎస్పి ఎమ్.డి.మోయిన్ వెల్లడించారు.రూ.3,00,000 నగదు, సాంసంగ్ గెలాక్సీ ఎ 35 మొబైల్, నేరానికి పాల్పడినప్పుడు ఉపయోగించిన ఆటో, నేరంలో ఉపయోగించిన కత్తులు పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.బ్యాంకులో బంగారం తాకట్టు ఉంటే వాటిని విడిపించి మార్కెట్ రేట్ ప్రకారం కొనుగోలు చేసి కమిషన్ తీసుకొని మిగిలిన డబ్బులు ఇస్తామని సోషల్ మీడియా వేదికగా విజయవాడకు చెందిన ఎస్.విఆర్ ఎస్.కే గోల్డ్ లిమిటెడ్ వారు యాడ్ పోస్ట్ చేశారు. ఈ యాడ్ ను చూసిన బాపట్ల జిల్లా వేటపాలెం మండలం లక్ష్మీపురం గ్రామంకు చెందిన మల్లి అలియాస్ ముంగా అలియాస్ మల్లెల రాజేష్ అతని ముఠా సభ్యులైన కావటి నాగరాజు, అన్నారెడ్డి ఇంద్ర అలియాస్ బబ్లు, మల్లి అలియాస్ ముంగా అలియాస్ మల్లెల మౌనిక అలియాస్ మౌనిశ, చిన్నబోతుల చంటి తండ్రి శేఖర్ రావులు ఒక ముఠాగా ఏర్పడినారన్నారు. వీరు మోసం చెయ్యాలనే ఉద్దేశంతో పథకం ప్రకారం రూ.4 లక్షల విలువగల బంగారం బ్యాంక్ ఆఫ్ బరోడాలో తాకట్టులో ఉందని వాటిని విడిపించి డబ్బులు ఇవ్వాలని విజయవాడకు చెందిన రెహమాన్ ను ఫోన్ ద్వారా సంప్రదించారు. వారి మాటలు నమ్మిన రెహమాన్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి కొనుగోలు చేసేందుకు ఈనెల 20 తారీకున చీరాల రావడంతో అతడిని నమ్మబలికి వేటపాలెం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని మల్లి రాజేష్ ఇంటి వద్దకు తీసుకు వెళ్లారు. ముందుగా పన్నిన పథకం ప్రకారం రెహమాన్ ను కత్తులతో భయపెట్టి, బెదిరించి అతని వద్ద ఉన్న 4 లక్షల రూపాయల నగదు, జేబులో ఉన్న డబ్బులు, శామ్సంగ్ కంపెనీ మొబైల్ ఫోన్ తీసుకొని కత్తులతో చంపడానికి ప్రయత్నించగా తృటిలో వారి భారీ నుండి తప్పించుకున్నాడు. తప్పించుకునే క్రమంలో నుదిటిపైన గాయం తో చీరాల గవర్నమెంట్ హాస్పిటల్ లో చేరి ఇచ్చిన పిర్యాదు మేరకు వేటపాలెం ఎస్సై పి.జనార్ధన్ కేసు నమోదు చేశారు.బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఇచ్చిన ఆదేశాల మేరకు చీరాల డిఎస్పి ఎమ్.డి.మోయిన్ సూచనలతో చీరాల రూరల్ సిఐ పి.శేషగిరి రావు పర్యవేక్షణలో వేటపాలెం ఎస్సై పి.జనార్ధన్, వేటపాలెం పోలీస్ స్టేషన్ పిఎస్ఐ జగజ్జీవనరావు రావు, స్టేషన్ సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ముద్దాయిల ఆచూకీ గుర్తించి ఆదివారం ఉదయం మల్లి అలియాస్ ముంగా అలియాస్ మల్లెల రాజేష్, కావటి నాగరాజు, అన్నారెడ్డి ఇంద్ర అలియాస్ బబ్లు, మల్లి అలియాస్ ముంగా అలియాస్ మల్లెల మౌనిక అలియాస్ మౌనిశ, చిన్నబోతుల చంటి లను అరెస్టు చేయడం జరిగింది. కేసుతో సంబంధం ఉన్న అన్నారెడ్డి మధు, అన్నారెడ్డి మహేంద్ర లు పరారీలో ఉన్నారు. వారి ఆచూకీ కొరకు విస్తృత గాలింపు కొనసాగుతుంది. రెహమాన్ ను బెదిరించి దోపిడీకి పాల్పడిన కేసును సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఛేదించి, చాకచక్యంగా ముద్దాయిలను అరెస్ట్ చెయ్యడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చీరాల రూరల్ సీఐ, వేటపాలెం ఎస్సై, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ దూడి అభినందించారు.

### దుడ్డు వెంకటేశ్వర్లు అకాల మరణానికి

# ఆమంచి కృష్ణమోహన్ నివాళులు

**బాపట్ల - నవభూమి :** చీరాల ఐక్య నగర్ లోని దుడ్డు సైమన్ రెండవ కుమారుడు దుడ్డు వెంకటేశ్వర్లు అకాల మరణానికి చింతిస్తూ చీరాల మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్ పూలమాలలు వేసి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పులిపాటి బాబురావు కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మేరీగ, రమేష్ బాబు, కొండ్రు కిరణ్ కుమార్, తేళ్ళ కోటేశ్వరావు, దేవరపల్లి బాబురావు, మద్దు విక్టర్, పిల్లి రవి, లాయర్ విజయ్ కుమార్, తదితర నాయకులు గ్రామ పెద్దలు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.



## ఓట్ల దొంగతనంపై ఒంగోలులో నేడే..కాంగ్రెస్ ర్యాలీ!

### ఓట్లు దొంగ... సీట్ల దొంగ గద్దె దిగు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా



**పొదిలి,ఆగస్టు 24(నవభూమి):** ఎన్నికల కమిషన్ బిజెపితో కుమ్మక్కై ఓట్ల దొంగతనానికి పాల్పడు తున్నందుకు నిరసనగా లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బీహార్ రాష్ట్రంలో ఓటు అధికార యాత్ర కు మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శన ల్లో భాగంగా ఒంగోలులో నేడు పెద్ద ఎత్తున జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు పొదిలిలో విలేకరులతో అన్నారు. సైదా మాట్లాడుతూ, బీహార్లోనే 65 లక్షల పైగా ఓట్లు తొలగించబడ్డాయని, ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో లక్ష ఓట్లకు పైగా, ప్రతి అసెంబ్లీకి 25,000 పైగా ఓట్లను చేర్చి బీజేపీకి అనుకూలంగా మారుస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ వెలుగులోకి తెచ్చిన ఈ "ఓట్ల కుంభకోణం"పై ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పలేక సుప్రీంకోర్టు ఎదుట కూడా ఇబ్బందికర స్థితిలో ఉందని ఆయన అన్నారు."ఓట్లు దొంగ, సీట్లు దొంగ గద్దె దిగు" నినాదాలతో ఈ నిరసన ర్యాలీ నేడు సాయంత్రం 3 గంటలకు మిరియాలపాలెం సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమై, ట్రంక్ రోడ్ మీదుగా బాపూజీ కాంప్లెక్స్ వద్ద గల గాంధీ విగ్రహం వరకు కొనసాగనుంది. కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సైదా పిలుపునిచ్చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ బాండ్లను అందించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు ఆగస్టు 22 నవ భూమి. :** వివిధ సమస్యల మీద సహాయం కోసం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజలకు చింతమనేని ప్రభాకర్ పూర్తిస్థాయిలో భరోసా ప్రభుత్వ సహాయం అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా ఆదివారం దెందులూరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో దుగ్గిరాల గ్రామానికి చెందిన కొమ్మ నాగలక్ష్మి కి 40 వేల రూపాయలు, కొమ్మ శ్రీనివాసరావుకు 55,700 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వారికి అందజేశారు. తమకు సహాయ సహకారాలు అందిచ్చి తమను ఆదుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు

## జిల్లా తెలుగుదేశం పార్టీ సమావేశంలో పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని





**దెందులూరు ఆగస్టు 24 నవభూమి :** ఏలూరులోని క్రాంతి కల్యాణంలో జరుగుతున్న ఏలూరు పార్లమెంటరీ స్థాయి తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి ,ఏలూరు పార్లమెంట్ కమిటీల సమన్వయకర్త రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ తోపాటు సహచర ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులతో కలిసి సమావేశంలో పాల్గొని పార్టీ నిర్మాణాత్మక అభివృద్ధి దిశగా ప్రసంగించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ , ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, చింతలపూడి శాసనసభ్యులు రోషన్ బాబు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు , మాజీ ఎమ్మెల్యే గంటా మురళి తో పాటు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఐఎఫ్సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ

**కందుకూరు,ఆగస్టు 24 (నవభూమి):** పేదవారి సహయార్థం నిర్వహిస్తున్న ఎన్నో కార్యక్రమాల్లో కందుకూరు పట్టణంలో ఈ రోజు ప్రతి ఇంటిలో బట్టలు పాతవి కొత్తవి వారికి సరిపోనివి, ఉపయోగపడనివి సేకరించి ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ వారికి అందించడం జరిగింది.సంస్థ నిర్వాహకులు అందరూ కలిసి ఆ బట్టలని ఉలవపాడులో కోటిరెడ్డి కుంటలో నివాసం ఉండే వృద్ధులకు, పిల్లలకు బట్టల అవసరం ఉందో తెలుసుకొని వారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మేము సైతం అంటూ సహకారం అందించిన ప్రతి ఒక్కరికి సంస్థ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్, సెక్రటరీ షంషేర్, ట్రెజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, ష%శీ%షుద్దీన్,యండి అష్వాక్ పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
సోమవారం
25 । ఆగస్టు । 2025

## డీఎస్సీలో సిక్కోలు సత్తా

**నరసన్నపేట, నవభూమి:-** ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి శుక్రవారం రాత్రి విడుదలైన మెరిట్ జాబితాలో జిల్లావాసులు సత్తాచాటారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో అన్ని కేటగిరీలు కలిపి 543 పోస్టులు ఉండగా, అందులో సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ) పోస్టులు 113(ఏజెన్సీతో కలిపి) ఉన్నాయి. ఎస్జీటీ పోస్టులకు సంబంధించి 6,032 మంది పరీక్ష రాయగా.. మార్కుల ప్రాతిపదికన మెరిట్ జాబితా విడుదల చేశారు. తొలి 12 స్థానాల్లో మొదటిస్థానం మినహా.. మిగిలిన స్థానాల్లో మహిళలు సత్తాచాటారు. ఎస్జీటీలో జిల్లాకు చెందిన అన్నెపు సింహాద్రినాయుడు 96.40 మార్కులతో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించారు. కుంచాల జ్యోతి 93.96, డోల శిరీష 92.36, మంతెన అనురాధ 92.24 మార్కులతో మొదటినాలుగు స్థానాలు పొందారు. 90 మార్కులు దాటి 16 మంది, 80 మార్కులు దాటిన వారిలో 170 మంది అభ్యర్థులు ఉన్నారు.స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో 1,038 మంది పరీక్షలు రాశారు. మీసాల గోవిందరావు 85.43 మార్కులతో ప్రథమస్థానం, సారవకోట సౌమ్య 83.96 మార్కులతో ద్వితీయ స్థానం, బెజ్జిపురం వెంకటరమణ 83.5 మార్కులు, బొడ్డేపల్లి యామిని కుమారి 82.41 మార్కులతో నాల్గోస్థానం పొందారు.స్కూల్ అసిస్టెంట్ హిందీ విభాగంలో 416 మంది పరీక్షలు రాశారు. వీరిలో లంకా చక్రపాణి 85.55 మార్కులతో మొదటిస్థానం, సీహెచ్.భారతి 85.25 మార్కులతో రెండోస్థానం, నక్క అరుణ 78.10 మార్కులతో మూడోస్థానం, జి. ధనలక్ష్మి 76.20 మార్కులతో నాల్గోస్థానం సాధించారు.స్కూల్ అసిస్టెంట్ ఒరియా విభాగంలో 16 మంది పరీక్షలు రాశారు.



## 11 సంవత్సరాల బిజెపి సుపరిపాలన సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు



**అనంతపురం ఆగస్టు 24 నవభూమి:** భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో 11సంవత్సరాల సుపరిపాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల అనుసారం మరియు అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ ఆధ్వర్యంలో అనంతపురం పట్టణం రాణి నగర్ మండలం రైల్వే స్టేషన్ నుంచి రెవెన్యూ కాలనీ అంతటా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మారుతి గోవింద ప్రసాద్ నాయకత్వంలో రాణి నగర్ మండలంలో ఇంటింటికి 11 సంవత్సరాల సుపరిపాలన కరపత్రాలు పంపిణీ చేస్తూ నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశం 11 సంవత్సరాలు చెందిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి డా.పోగుల నాగేంద్ర మండల అధ్యక్షులు చిరంజీవి,జిల్లా సెల్ కన్వీనర్ భీమశేఖర్ మోర్చా చక్రధర్ యాదవ్ దిలీప్ ,శ్రీనాథ్ , అశోక్ నగర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటి పరిరక్షణ కోసం అనంతలో పులి కేక



**అనంతపురం, ఆగస్టు 24, నవభూమి:** పెనుకొండ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆర్డీటి సంస్థ పరిరక్షణకై దళితుల అఖిలపక్ష సమావేశం యం ఆర్ పి యస్ సీనియర్ లీడర్ దాస్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది . బహుజన చైతన్య వేదిక తరపున వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ పాల్గొని ఆర్ డి టి సంస్థ పరిరక్షణకై బహుజన చైతన్య వేదిక రాజీలేని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నాదని సెప్టెంబర్ 15న అనంతపురంలో జరగబోయే పులి కేక కార్యక్రమంలో తన వంతు సహకారం అందించడానికి ఎల్లవేళలా ముందుంటానని పులి కేక సభలో ప్రతి దళిత బిడ్డ ఆర్ డి టి సంస్థ పరిరక్షణ కై పులుల వల్లే గర్జిస్తూ ఈ గర్జనలు ఢిల్లీలోని ప్రధానికి, అమరావతి లోని సీఎంకు వినపడేలాగా గర్జించాలని పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో వేదిక గౌరవాధ్యక్షుడు రొద్దం బాబు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార, గౌరవ సలహాదారులు మునిమడుగు నరసింహులు, మరియు బీస్గానిపల్లి రామాంజినప్ప, రాంపురం రామాంజనేయుల, రంగేపల్లి కదిరప్ప, తిరుపతయ్య, కోనాపురం మారుతి, జిల్లా యూత్ లీడర్ శశ, రాజశేఖర, పైడేటి రాందాస ఎస్సీ కాలనీ యూత్ పాల్గొన్నారు.

## కేంద్ర గ్రంథాలయంలో వ్యులవ్ రీడింగ్



**అనంతపురం ఆగస్టు 24 నవభూమి:** జాయింట్ కలెక్టర్ జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్చార్జి ఛైర్మెన్ శివ నారాయణ శర్మ అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ , జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం వారి అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురం నందు 24-08-25 న ఆదివారం ఉదయం 10 గంటలకు వ్యు లవ్ రీడింగ్ అనే కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో శిక్షకులు డాక్టర్ అంకె రామలింగయ్య పి హరి ఎక్సేంజ్ రిటైర్డ్ డి.ఎస్.పి, పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడినది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పి. కమ్మన్నడి. గోవిందు సహాయ గ్రంథాలయ అధికారి, హేమమాలిని, ఇందిరమ్మ, ముత్యాలమ్మ, పి. శివమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## 8 కేజీల 100 గ్రాములు గంజాయి పట్టివేత

**బాపట్ల - నవభూమి :** ఆంధ్రప్రదేశ్ ఈగల్ చీఫ్ అకే రవి కృష్ణ ఆదేశాలమేరకు బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి సూచనల మేరకు మాదకద్రవ్యాల తనిఖీలలో 8 కేజీల 100 గ్రాములు గంజాయి పట్టివేశారు. ఆదివారం 3 గంటలకు బాపట్ల రైల్వేస్టేషన్లో బిలాస్పూర్ నుండి తిరుపతి ట్రైన్ 17481ను బాపట్ల నుండి చీరాల వరకు బాపట్ల ఆర్.పి.ఎఫ్ ఎస్సై మనోజ్ కుమార్ రెడ్డి,బాపట్ల పట్టణ పోలీసులు ఏఎస్సై నరసింహ మూర్తి,పోతురాజు, చంద్రమౌళి,తిరుపతమ్మ, చీరాల జిఆర్పి ఎస్సై కొండయ్య,ఏఎస్సై కె. శ్రీనివాస్ రావు, కానిస్టేబుల్ నాగార్జున, చీరాల ఆర్పీయఫ్ శ్రీనివాస్ రెడ్డి,బాపట్ల జిఆర్పి కానిస్టేబుల్ దేవమ్మ,స్వప్న, జి బి రమణ, డాగ్ స్క్వాడ్ టీం , ఈగల్ టీం దుర్గాప్రసాద్,సతీష్ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.



# సండే ఆన్ సైకిల్ ర్యాలీని

## ఘనంగా ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుషార్ దూడి

- సైక్లింగ్ వలన మానసిక ప్రశాంతత చేకూరి శారీరక రుగ్మతలు అదుపులో ఉంటాయి
- ఉత్సాహంగా పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది
- సైక్లింగ్ అనేది పర్యావరణ హితమైనది
- జిల్లా ఎస్పీ తుషార్ దూడి








**బాపట్ల - నవభూమి :** సైక్లింగ్ అనేది పర్యావరణ హితమైనదిగా ఉండటంతో పాటు,మానసిక ఒత్తిడిని నియంత్రించడంలో,శారీరక దృఢత్వాన్ని, వ్యక్తిగత ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు.ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ,వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడం,కాలుష్య నివారణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీను నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు.ఆదివారం ఉదయం బాపట్ల పట్టణంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం,చీలిరోడ్డు,మున్సిపల్ కార్యాలయం, పాత బస్టాండ్,గడియార స్థంభం సెంటర్,అంబేద్కర్ విగ్రహం వరకు సాగి,మళ్లీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకుంది.అనంతరం పోలీస్ అధికారులు,సిబ్బంది యోగాసనాలు చేసి ఆరోగ్యాన్ని మెరుగుపర్చే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ఘనంగా ప్రారంభించామన్నారు.ప్రకృతితో స్నేహపూర్వకంగా ఉండే జీవనశ్కెలి (ఎకో ఫ్రెండ్లీ) పట్ల ప్రజల్లో చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రతి రోజు సైక్లింగ్ చేయడం వలన ఆరోగ్యానికి మేలు చేసేందుకు తోడ్పడుతోందని,పర్యావరణాన్ని రక్షించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు.గుండె సంబంధిత రోగాల నివారణ, మధుమేహ నియంత్రణ,ఒత్తిడిని తగ్గించడం,శరీర బరువు నియంత్రణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు సైక్లింగ్ ద్వారా పొందవచ్చని వివరించారు.పోలీస్ ఉద్యోగం నిత్యం ఒత్తిడితో కూడుకున్నదనీ,అలాంటి పనిలో ఆరోగ్యంగా ఉండేందుకు సైక్లింగ్ వంటి వ్యాయామాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.శారీరకంగా శక్తివంతంగా తయారయ్యేందుకు కూడా ఇది ఒక మంచి మార్గమని పేర్కొన్నారు.స్నేహితులు,బంధువులు, ఉద్యోగస్తులు సమూహాలుగా సైక్లింగ్ చేయటం వలన వారి మధ్య ఐక్యత,భావాలు,స్నేహ సంబంధాలు మరింత మెరుగవుతాయన్నారు.ప్రస్తుత సమాజంలో వాహనాల వాడకం పెరిగిన కొద్దీ వాయు కాలుష్యం,ధ్వని కాలుష్యం,వాతావరణ మార్పులు గణనీయంగా పెరిగిపోతున్నాయని, ఇవన్నీ మన ఆరోగ్యంపై,భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వెల్లడిరచారు.ఈ పరిస్థితికి ప్రత్యామ్నాయంగా సైకిల్ వాడకాన్ని ప్రజల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందని,సైక్లింగ్‌ను ఆరోగ్యకర అలవాటుగా ప్రజల్లో అలవరచేందుకు ప్రతి ఆదివారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ ర్యాలీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.ర్యాలీలో జిల్లా పోలీస్ అధికారులు,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారని,రాబోయే రోజుల్లో ప్రజలు,ఇతర శాఖల ఉద్యోగులు,విద్యార్థులు తదితరులను భాగస్వాములుగా చేసుకొని మరింత విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి పి.విజయ సారథి,బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు,సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల టౌన్ సిఐ రాంబాబు, రూరల్ సిఐ శ్రీనివాసరావు,రూరల్ సర్కిల్ సిఐ హరికృష్ణ ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాసనా ఛాంపియన్ షిప్ 2024బి 25 పోటీలు







**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా యోగా ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా యోగాసనా ఛాంపియన్ షిప్ 2024బి 25 పోటీలు బాపట్ల ఎకో హౌస్ లో హౌస్ లో నిర్వహించారు. బాపట్ల జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు కళ్లెం హరినాధ రెడ్డి విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేసి ,బాల్యదశ నుండి యోగాను అలవర్చుకొని శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందాలని, జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు సిద్ధపడవలసిందిగా కోరారు. యోగాకు సంబంధించి మా అసోసియేషన్ అన్ని విధాల తోడ్పాటును అందించుట జరుగునని తెలిపారు. ముఖ్యఅతిథి చాపల సుబ్రహ్మణ్యం పాల్గొని విజేతలను అభినందిస్తూ, విద్యతో పాటు కో కర్కులర్ అంశాల్లో యాక్టివ్ గా ఉండి పోటీ పరీక్షలకు కావలసిన జ్ఞానాన్ని, అనుభవాన్ని పాఠశాల, కాలేజీ స్థాయిలోనే పొందాలని యోగా ద్వారా మానసిక, జ్ఞాపక శక్తి పెంపొందించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. బాపట్ల జిల్లా యోగా అసోసియేషన్ సెక్రెటరీ అల్లాడి. రవికుమార్ మాట్లాడుతూ బాపట్ల పరిధిలోని అన్ని పాఠశాలలో యోగాకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా మా సంస్థ కృషి చేస్తుందని ఆయా పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు యోగాకు ప్రాధాన్యత విస్తూ విద్యార్థులకు యోగాసనాలు ద్వారా యోగ విద్యను ముందుకు తీసుకువెళుతున్నారని ,ఈ క్రమంలో ఆదివారం జిల్లా యోగాసనా ఛాంపియన్షిప్ నిర్వహించినామని తెలిపారు.బాపట్ల జిల్లా యోగాసన అసోసియేషన్ కన్వీనర్ గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఏర్పాటు చేసిన యోగాంధ్రలో కూడా అందరూ పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని నేటి బాలరే రేపటి పౌరులు కనుక బాల్య దశ నుండి యోగాను క్రమం తప్పకుండా చేయాలని కోరారు. అడ్వకేట్ సతీష్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, ఈ సౌకర్యాలను ఉపయోగించుకొని మంచి ఉన్నత స్థాయికి రావాలని విద్యార్థులను కోరారు.జిల్లా యోగాసనా ఛాంపియన్షిప్ 2024బి 25 లో, సబ్ జూనియర్స్ విభాగంలో షేక్ సర్వరాజు, షేక్. సమీర్, జూనియర్స్ విభాగంలో ఏ .షర్మిల రాణి ,కె.అక్షయ, కే. హర్షిత, సీనియర్స్ విభాగంలో ,బి ప్రవళిక, పి.శ్రీనిధి, టీ.మేఘ వర్షిని స్థానాలు పొందారు. విజేతలకు మెడల్స్ ప్రశంస పత్రాలు ను అందజేశారు. కార్యక్రమంలో పాలపర్తి శాంతకుమారి, సిహెచ్ పావని కుమారి యోగసాధకులు పాల్గొన్నారు.

# రెడీఎస్సీ

**ఏలూరు నవభూమి:-** నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు చిరకాలంగా ఎదురుచూస్తోన్న మెగా డీఎస్సీ%-%2025 నియామకాల ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరువైంది. డీఎస్సీ పరీక్షలు రాసిన అభ్యర్థుల మెరిట్ జాబితాలను సబ్జెక్టుల వారీగా విడుదల చేసిన విద్యాశాఖ తదుపరి సెలెక్టెడ్ అభ్యర్థుల యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లతో కూడిన లాగిన్‌లకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిమిత్తం శనివారం రాత్రి లేదా ఆదివారం కాల్ లెటర్లను పంపడానికి ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,074 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి విడుదలైన నోటిఫికేషన్ మార్గదర్శకాలకు



లోబడి నియామకాలను పూర్తిచేసి, సెప్టెంబరు 5న కొత్త ఉపాధ్యాయులు వి?ధుల్లో చేరేలా కసరత్తు జరుగుతోంది. సర్టిఫికెట్ల పరిశీలనకు సోమవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని ఏలూరు, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల 48 మండలాలు, మున్సిపాల్టీలు, ఏలూరు నగరపాలకసంస్థ యాజమాన్యాల టీచరు పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు వట్లూరులోని సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు హాజరుకావాల్సి ఉంది. సర్టిఫికెట్ల పరిశీలనలో ఎవరైనా అభ్యర్థులు అనర్హులుగా తేలితే వారిస్థానంలో తదుపరి మెరిట్ అభ్యర్థులను పిలుస్తారు. ధ్రువపత్రాల పరిశీలనలో పాటించాల్సిన మార్గదర్శకాలపై శనివారం సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉమ్మడి జిల్లా డీఈవో, డీఎస్సీ కన్వీనర్ ఎం.వెంకటలక్ష్మమ్మ, పలు శాఖల జిల్లా అధికారులు, విద్యాధికారులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. పశ్చిమ గోదావరి జిల్లా డీఈవో నారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్లు అవధాని, వెంకట ప్పయ్య, డీవైఈవోలు రవీంద్రభారతి, సుధాకర్, ఎంఈవో ఎస్.నరసింహమూర్తి పాల్గొన్నారు.సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఏర్పాట్లపై ముఖ్యాంశాలు..పాఠశాల విద్యాశాఖ యాజమాన్యంలో మొత్తం 1,035 పోస్టులు, గిరిజన సంక్షేమశాఖ ఆశ్రం పాఠశాలల్లో 32 పోస్టులు, జువనైల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ స్కూల్స్‌లో ఏడు పోస్టులు కలిపి మొత్తం 1,074 ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమవుతుంది. వెరిఫికేషన్ నిమిత్తం సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 2 బ్లాకుల్లో 22 కౌంటర్లు, 44 ప్రత్యేక గదుల్లో ఏర్పాట్లు చేశారు. 3 స్టాండ్ బై కౌంటర్లు, 6 ప్రత్యేక గదులను సిద్ధంగా ఉంచారు. అన్నింటికీ ఇంటర్నెట్ కనెక్షన్లు ఏర్పాటు చేసి శనివారం ట్రయల్‌రన్ నిర్వహించారు.హాజరైన అభ్యర్థులకు అవగాహన నిమిత్తం కళాశాల గేటు వద్ద సెలక్షన్ జాబితాలను ప్రదర్శిస్తారు. సీనియార్టీ లిస్టు ప్రకారం అభ్యర్థులకు గేటువద్దే టోకెన్ ఇచ్చి లోపలికి పంపిస్తారు

## ఏలూరులో టీడీపీ పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం

### మంత్రి గొట్టిపాటి, కొలుసు పార్థసారథి





**ఏలూరు, ఆగస్టు 24 (నవభూమి):** ఏలూరు నగరంలోని క్రాంతి ఫంక్షన్ హాల్‌లో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహచర మంత్రి కొలుసు పార్ధసారధితో కలిసి పాల్గొన్నారు.భవిష్యత్ కార్యాచరణపై పార్టీ నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, పార్టీ బలపరచడమే కాకుండా ప్రజలతో మరింతగా మమేకమై పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ మొదటివారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన





**అనంతపురం, ఆగస్టు 24 నవభూమి బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సెప్టెంబర్ మొదటివారంలో అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్థల పరిశీలన చేశారు.ముందుగా ఆదివారం సాయంత్రం అనంతపురం రూరల్ మండలంలోని కందుకూరు వద్ద (అనంతపురం - కదిరి జాతీయ రహదారి పక్కన), అనంతరం అనంతపురం - బెంగళూరు జాతీయ రహదారి పక్కన రాప్తాడు మండలంలోని ఎంఐజి లేఅవుట్ వద్ద ఉన్న స్థలాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు.తదనంతరం గార్లదిన్నె మండలంలోని కనుంపల్లి గ్రామం (అనంతపురం - హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన) వద్దనున్న స్థలాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనే వీలుగా అనంతపురం పట్టణానికి దగ్గరలో మరికొన్ని చోట్ల అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని ఆర్డీఓని, తహసీల్దార్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ వచ్చి వెళ్లేందుకు వీలుగా వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లను పిలిపించి సంబంధిత స్థలాల స్కెచ్ లను సిద్ధం చేసి పంపాంచాలని సూచించారు. త్వరితగతిన స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు, అనంతపురం, అనంతపురం రూరల్, గార్లదిన్నె మండలాల తహసిల్దార్లు హరికుమార్, మోహన్ రావు, ఈరమ్మ, ఎస్సై విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాలు గాలికి వదిలేసిన అక్రమ మట్టి ఇసుక రవాణాదారులు

**మాదుగుల ఆగస్టు 25 నవభూమి:** మండలం లోని రెవెన్యూ అధికారులు ఆదేశాలను ధిక్కరించి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక , మట్టి , గ్రావెల్ అక్రమ రవాణా యధేచ్ఛగా కొనసాగుతుంది. ముఖ్యంగా ఆదివారాల్లో అధికారులు రారు అనే భావనతో ఈ దందా జోరుగా సాగుతుంది. ఇదే క్రమంలో ఆదివారం చీడికాడ మండలం లోని మంచిర్యాల గ్రామం లో రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిని చూసి స్థానికులు ఆశ్చర్యానికి లోనయ్యారు.అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిని చూసిన స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోక పోవడం , అక్రమంగా మట్టిని తరలిస్తున్న యజమానులు అధికారులతో మాట్లాడమని చెప్పడం విడ్డూరంగా ఉందని స్థానికులు అన్నారు.వెంటనే అధికారులు స్పందించి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిని అడ్డుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.



# హౌసింగ్ బిల్లులకు ఎదురుచూపు



**రాజాం, నవభూమి:-** బిల్లుల కోసం ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు ఎదురుచూపు తప్పడం లేదు. మొత్తం రూ.15.32కోట్ల బిల్లులు పెండింగ్ ఉన్నాయి. బిల్లులు చెల్లిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చి ఏడాది అవుతున్నా ఇంకా అమలుకు నోచుకోకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. 2014లో టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకాన్ని అమలు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి నిర్మాణానికి రూ.2 లక్షలు మంజూరు చేసింది. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సబ్‌ప్లాన్ నిధులను రూ.70 వేల నుంచి రూ.లక్ష వరకూ అదనంగా మంజూరు చేసింది. 2014 నుంచి 2017 వరకూ మంజూరైన ఇళ్లకు బిల్లుల చెల్లింపులు సక్రమంగానే జరిగాయి. ఆ తరువాత బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగింది. ఇంతలో ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ రావడంతో చెల్లింపులు నిలిచిపోయాయి. ఆ ఎన్నికల్లో టీడీపీ ఓడిపోయింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ పెండింగ్ బిల్లులు చెల్లించలేదు. అప్పటి నుంచి లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి 5,186 మంది లబ్ధిదారులకు రూ.15.32 కోట్లు చెల్లించాల్సి ఉందని జిల్లా అధికారులు నివేదికలు పంపారు. కానీ, ఏడాది అవుతున్నా వాటికి మోక్షం లేదు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక నాయకులు చాలాచోట్ల కలెక్షన్ల పర్వానికి దిగారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో భాగంగా నిర్మించిన ఇళ్లకు బిల్లులు మంజూరు చేయిస్తామని చాలా గ్రామాల్లో భారీగా వసూళ్లకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. అయితే జగన్ సర్కారు నుంచి ఉలుకూపలుకూ లేకపోవడంతో లబ్ధిదారులు నిలువునా మోసపోయారు. అటు బిల్లులు రాక.. ఇటు నేతలకు కొంత వరకూ సమర్పించుకొని రెండింటికీ చెడ్డ రేవడిగా మారిపోయారు. జిల్లాలో రాజాం నియోజకవర్గంలో అధికంగా రూ.4.2కోట్ల బిల్లులు పెండింగ్ ఉండగా, అత్యల్పంగా విజయనగరం నియోజకవర్గంలో రూ.68 లక్షలు చెల్లించాల్సి ఉంది.

## 250 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు



**బాపట్ల - నవభూమి :** యజ్ఞ హాస్పిటల్ బాపట్ల ఆధ్వర్యంలో ఆదివారం కాకుమానులో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో మొత్తం 250 మంది రోగులకు ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. యజ్ఞ శ్రీకాంత్ బెలంకొండ , డా. మాధవి చెలంకొండ , డా. బి. పవన్ కుమార్ పాల్గొని రోగులకు ప్రత్యేక వైద్య సలహాలు ఇచ్చారు. ఉచితంగా రక్తపోటు, షుగర్, ఈసిజి, ఎక్స్-రే, బీపీ టెస్టులు నిర్వహించగా, అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో యజ్ఞ హాస్పిటల్ ఈ శిబిరాన్ని నిర్వహించిదని డాక్టర్ యజ్ఞ శ్రీకాంత్ బెలంకొండ అన్నారు. ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం, ప్రతి ఒక్కరికీ మంచి ఆరోగ్య సేవలు చేరాలని మా కృషి అని తెలిపారు. హాస్పిటల్ తరఫున శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో డిఎస్పి సమావేశం

### వినాయక చవితి పండుగ సందర్భంగా ఎటువంటి అల్లర్లు గొడవలు జరగకుండా చూడాలి



**అనంతపురం ఆగస్టు 24 నవభూమి:** వినాయక ఉత్సవాల నేపథ్యంలో అన్ని మతాల పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో ఆదివారం అనంతపురం డీఎస్పీ ఆఫీస్ లో నగర పోలీసుల శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్సవాల ప్రశాంత నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు, మత పెద్దలు సహకరించాలని అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు పిలుపు. గణేష్ మంటపాలు, పందిళ్ళ ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలి. గణేశ్ ఉత్సవాల నిర్వహణలో అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా సభ్యులు బాధ్యత వహించాలని పిలుపు. ఉత్సవాల నిర్వహణలో ప్రతీ ఒక్కరూ మతసామరస్యాన్ని పాటించాలని...ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు గురి చేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలి. సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగు డాన్సులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామని....మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.

## మద్యం సేవించి పండుగ కార్యక్రమని ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు

### పట్టణ సీఐ రాంబాబు



**బాపట్ల - నవభూమి :** ఎవరైనా మత్తు పదార్థాలు/మందు సేవించినా పండుగ కార్యక్రమని చెడగొట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ రాంబాబు అన్నారు. ఆదివారం పట్టణ సీఐ రాంబాబు పట్టణంలోని మూడవ వార్డు,రెల్లి కాలనీలో అవగాహన సదస్సు నిర్వహించారు. వినాయక చవితి పండుగ వస్తున్న సందర్భంగా డైరెక్ట్‌గా మండపాల దగ్గరకు వెళ్లి కమిటీ సభ్యులతో,యువతతో దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఊరేగింపు వేళలో గిల్లి,గిచ్చి గొడవలు తీసే దుష్ట శక్తులు ఉంటారు అని, అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని కూడా నివారించాలని తెలిపారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



**చాపాడు, నవభూమి:-** మండల కేంద్రమైన చాపాడులోని ఎరువుల దుకాణాలను మైదుకూరు ఏడీఏ క్రిష్ణమూర్తి, ఏవో పద్మలత మంగళవారం తనిఖీ చేశారు. దుకాణాల్లోని రికార్డులను క్రిష్ణమూర్తి పరిశీలించారు. డీలర్లు రసాయనిక ఎరువులను రైతులకు ఎక్కువ రేటుకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతులకు అవసరం ఉన్నన్ని రసాయనిక ఎరువుల బస్తాలు అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. రైతులు యూరియాను వరిపైరు సాగుకు ఎక్కువగా ఉపయోగించవద్దని అవసరాన్ని బట్టి పైరు పెరుగుదలకు రైతులు రసాయనిక ఎరువులను పలు దపాలుగా ఉపయోగించాలన్నారు.

## జిల్లాల అంశం కదిలించింది

# కూటమి ప్రభుత్వమే కదా




**బాపట్ల - నవభూమి :** జిల్లాల అంశం కదిలించింది తెలుగుదేశం పార్టీనే కదా వైసిపి వారు వదంతులు సృష్టించారు అని అనటం ఏంటి జిల్లా ఇచ్చింది తెచ్చింది వైసిపి పార్టీ వారేగా జిల్లా తరలి పోతుంది జిల్లాల అంశం కదిలించింది కూటమి ప్రభుత్వం మే కదా అని శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. బాపట్ల టౌన్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైసిపీ ప్రభుత్వం హయాంలో జిల్లా వచ్చిందని జిల్లా పోవడానికి వైసిపీ కారణం అని శాసన సభ్యులు మట్లాడుతున్న మాటలు వింతగా ఉన్నాయన్నారు. మా ప్రభుత్వం హయం లో ప్రతి పార్లమెంట్ ఒక జిల్లా గా ఉండాలి అని ప్రభుత్వం నిర్ణయించిందని నాయకులు అందరితో సంప్రదింపులు చేసి, అందరిని కలుపుకుని జిల్లా కొరకు కృషి చేసినాను అని గత మా ప్రభుత్వం హయాంలో అందరిని కలుపుని ఒప్పించిన జిల్లా కొరకు కృషి చేసిన అన్నారు. జరగసిన నష్టం జరిడింది ఇప్పుడు నేను ఉండను అంటే ఉపయోగం ఏంటి అన్నారు. జిల్లా వచ్చింది వైసీపీ ప్రభుత్వం లో అనేది శాసన సభ్యులు మరచి పోయారని గుర్తు చేశారు. బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ బాపట్ల మెడికల్ కాలేజీ విషయంలో ఎందుకు నోరు మేదపడం లేదన్నారు. 82 కోట్లు రూపాయలు తో పునాదులు వేస్తే మెడికల్ కాలేజీ ని కనీసం నోరు మేదపడం లేదన్నారు. బాపట్ల జిల్లా తరలి వెళ్లిన తర్వాత బాపట్ల శాసనసభ్యులుగా మీరు ఈ పదవి లో ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అన్నారు. బాపట్ల ప్రజలు ఎంతోమంది నాకు ఫోను చేసి జిల్లా కేంద్రం తరలిపోతుందని ఆందోళన పడుతున్నారన్నారు. జిల్లా ప్రధాన కేంద్రం గా లో శాసన సభ్యులు గా ఉన్న మీరు జిల్లా పోకుండా పోరాటం చేయాల్సింది పోయి నేను తప్పుకుంటాను అనాలిసిన పదాలు కాదన్నారు. ఒక పక్కన చీరాల వారు జిల్లా కేంద్రం కావాలని రౌండ్ టేబుల్ సమవేశాలు పెడుతున్నారని అర్జీలు ఇస్తుంటే ఇక్కడ బాపట్ల అధికార పార్టీ బాధ్యతగా తెలుగుదేశం పార్టీవారు ఎవరైనా స్పందిస్తారని చూశాను ఎవరు స్పందించలేదు, భరోసా కూడా ఇవ్వలేదన్నారు. సూర్యాలంక బీచ్ అభివృద్ధి కి రూ. సూర్య లంక పర్యాటక అభివృద్ధి కి 98 కోట్లు రూపాయలు నిధులు వచ్చాయని చెప్పారు దానికి సంభందించిన డీపీఅర్ ఎక్కడ కూడ చూపలేదని అ నిధులు ఎటు వెళుతున్నాయన్నారు. పర్యటన కేంద్రం అభివృద్ధి ని మేము కూడా స్వాగతిస్తున్నామన్నారు. మేము ఒక బాధ్యత గల ప్రతిపక్షంగా మాట్లాడుతున్నామన్నారు. వికలాంగులకు సంబంధించి కొంతమందికి పెన్షన్లు తొలగిస్తామని నోటిసులు ఇవ్వడం వారి మనో భావాలు దెబ్బతీయడమే కూటమి ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. దివ్యంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య చేపట్టిన నిరసన దీక్ష లో భాగంగా మా నాయకులు ని అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెట్టడం అత్యంత హేయమైన చర్య అని ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ తొలగింపుకు నిరసన కార్యక్రమానికి వెళ్లి సెల్ టవర్ ఎక్కిన రామయ్య దించే ప్రయత్నం చేసిన వైసీపీ నాయకులపై కేసులు పెట్టడం ఏంటి ఇది మంచి సాంప్రదాయం కాదన్నారు. మా నాయకులు పైన పెట్టిన అక్రమ కేసులు అన్ని ఉపసమహరించుకోవాలన్నారు. ఎవరికీ పైన అయినా కేసులు పెట్టాలి అంటే కారణం ఉండాలని అన్యాయం పెట్టిన కేసులు అన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. అర్హులు అయినా వారికీ కూడా పెన్షన్ తొలగించడం వారిని వెరిఫికేషన్ కి పిలవడం కూటమి పెద్ద తప్పు చేస్తుందన్నారు. దివ్వంగుల విషయం లో ప్రభుత్వం చొరవ తీసుకుని వారికి తగిన న్యాయం చేయాలని అన్నారు. ?రైతులకి పంటల సమయం లో రైతులకి కలవలసిన ఎరువులు అందించడం లో కూటమి ప్రభుత్వం పూర్తి గా విఫలం అయిందని యూరియ ను రైతులకి అందించడం విఫలం అయినారని యూరియా కొరత నేటి వరకు అందించ లేకపోయారని రైతులు గోడు పట్టించుకునే నాధుడు లేదని రైతులు నాట్లు వెసుకున్న వారు, యదలు పెట్టుకున్న వారు అకాల వర్షాలు, అధిక వర్షాలు, అనుకోని వర్షాలు వల్లన కొద్ది రోజులు కి నీట మునిగి పూర్తిగా నష్ట పోయారని రైతులు వాపోతున్నారాని ప్రభుత్వం పంట నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలు పూర్తి అయినా కూడా పాలనదృష్టి పెట్టలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవ రెడ్డి,చేజర్ల నారాయణ రెడ్డి, గవిని కృష్ణ మూర్తి, జోగి రాజా,మార్పు బెనర్జీ, సోహిత్ యాదవ్, రాజశేఖర్, గోపి,ఏడుకొండలు, అంకమ్మరావు,గవిని ప్రసాద్, పాల్గొన్నారు.

# ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి



**జమ్మలమడుగు, నవభూమి:-** వినాయక చవితి పండుగ వేడుకను ఎక్కడ ఎలాంటి అల్లర్లు జరుగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ తెలిపారు. గురువారం జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులకు ఆర్డీవో కార్యాలయ సభాభవనంలో వినాయక చవితి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సాయిశ్రీ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ వినాయక చవితి పండుగ రోజు నుంచి 3 నుంచి అయిదు రోజులపాటు విగ్రహాలను వినాయక ఉత్సవ కమిటీవారు కొలువు తీర్చడానికి తప్పనిసరిగా అనుమతి పొందాలన్నారు. ప్రొద్దుటూరు డీఎస్పీ భావన మాట్లాడుతూ జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలో జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, తదితర పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు కొలువు చేసే చోట ఆర్గనైజింగ్ కమిటీవారు అనుమతి పొందాలన్నారు. ఎవరైతే విగ్రహాన్ని కొలువు చేస్తున్నారో అలాంటివారు ముందస్తుగా ఒక యాప్ ఉంటుందని, ఆ యాప్‌ను అప్‌లోడ్ చేయడం వలన అక్కడే అనుమతి వస్తుందన్నారు. . అనంతరం జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డీజేకి అనుమతి లేదని అలా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ప్రొద్దుటూరు రవిచంద్రారెడ్డి, జమ్మలమడుగు వెంకటరామిరెడ్డి, తహసీల్దార్లు గురప్ప, గంగయ్య, శ్రీనివాసరెడ్డి, శోభన్‌బాబు, నరసింహ, సీఐలు, ఎస్ఐలు, ముస్లింలు, సిబ్బంది పాల్గొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు. వినాయకచవితి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకు లు ప్రభుత్వ నిబందనలు తప్పకుండా పాటిం చాలని లేకుంటే చర్యలు తప్పవని సీఐ విశ్వనాథరెడ్డి, ఎస్ఐ నాగముర ళిలు పేర్కొన్నారు. ఎర్రగుంట్ల అర్బన పోలీసుస్టేషన పరిధిలోని వినా యక విగ్రహాల నిర్వాహకులతో గురువారం సమావేశంలో వారు మా ట్లాడుతూ ఎలాంటి మత ఘర్షణలకు పాల్పడకూడదన్నారు. అలాగే సూచించిన చోటే నిమజ్జనం చేయాలన్నారు. మైలవరంలో: గ్రామాల్లో వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసు, విద్యుత, తదితర శాఖల ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మైలవరం ఎస్ఐ రామసుందర్‌రెడ్డి గురువారం తెలిపారు. వినాయక నిమజ్జన కార్యక్రమ వివరాలను పోలీసు స్టేషన్‌లో తెలియజేయాలని తెలిపారు. మండపాల కమిటీ సభ్యులు, ప్రజలు పండుగను శాంతియుతంగా సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. కలసపాడులో: వినాయక చవితి పడుగ సందర్భంగా మండపాలు వినాయక విగ్రహా లను నిలుపుటకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని ఎస్ఐ తిమోతి తెలి పారు. పండుగ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు విగ్రహాలు ఏర్పాటుచేస్తున్న గ్రా మాల వారితో పాటు ప్రజల సహకారం అవసరమన్నారు.

# రెండున్నరేళ్లయినా పూర్తికాలే!

**చీపురుపల్లి, నవభూమి:-** చీపురుపల్లి ఆర్వోబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జి) పనుల్లో జాప్యం జరుగుతోంది. పనులు ప్రారంభించి రెండున్నరేళ్లు దాటుతున్నా ఇంకా పూర్తికాలేదు. సర్వీసు రోడ్డు వివాదం పరిష్కారం కాకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధుల ముందు చూపు లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఫలితంగా చీపురుపల్లి మీదుగా రాజాం వైపు వెళ్లే ప్రయాణికులు నరక యాతన అనుభవిస్తున్నారు. ఇదీ పరిస్థితి..చీపురుపల్లి పట్టణానికి నడిబొడ్డున సుమారు వందేళ్ల కిందట నిర్మించిన ఆర్వోబీ (రైల్వే ఓవర్ బ్రిడ్జి) కాల పరిమితి పూర్తి కావడంతో, దాని స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి రైల్వే అధికారులు ప్రతిపాదించారు. దీని కోసం రైల్వే శాఖ రూ.11 కోట్లు మంజూరు చేసింది. 2023 మార్చి 20న రైల్వే ఉన్నతాధికారులు ఈ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రధాన వంతెన నిర్మాణం దాదాపు పూర్తయినప్పటికీ మిగతా పనులు ఇంకా పూర్తి కాలేదు. అప్రోచ్ రోడ్డు, దానికి అనుసంధానంగా నిర్మించాల్సిన సర్వీసు రోడ్డు విషయంలో వివాదం తలెత్తింది. బ్రిడ్జికి సమీపంలో రైల్వే ట్రాక్‌ను ఆనుకొని ఉన్న రిక్షా కాలనీ, కొత్తఅగ్రహారం ప్రాంతాలకు ఇప్పటి వరకూ పాత బ్రిడ్జి పక్కనుంచి మార్గం ఉంది. ఈ రెండు ప్రాంతాల ప్రజలు ఈ రోడ్డు మార్గంలోనే రాకపోకలు సాగిస్తున్నారు. అయితే, కొత్తగా ఆర్వోబీ నిర్మిస్తుండడంతో ఈ రోడ్డు మూత పడే పరిస్థితి ఏర్పడింది. రిక్షా కాలనీ, కొత్తఅగ్రహారం ప్రాంతాలకు రహదారి సౌకర్యం యధావిధిగా కొనసాగాలంటే, మెయిన్ రోడ్డులో ఉన్న ఆక్రమణలు తొలగించాలి. వాటి తొలగింపుపై ప్రస్తుతం వివాదం నడుస్తోంది. సర్వీసు రోడ్డు నిర్మాణం కోసం తమకు తగినంత స్థలం అప్పగించాలని ఇప్పటికే రైల్వే అధికారులు ప్రతిపాదించడంతో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి, ఆక్రమణల తొలగింపునకు మార్కింగ్ ఇచ్చారు. ఎమ్మెల్యే కళావెంకటరావు కూడా ఆక్రమణదారులతో మాట్లాడి, ఆక్రమించిన స్థలంలో కనీసం పది అడుగుల స్థలాన్ని సర్వీసు రోడ్డు కోసం వదులుకోవాలని సూచించారు. అయితే, ఆ పని మాత్రం ఇప్పటి వరకూ జరగలేదు. దీంతో సర్వీసు రోడ్డు, ఆర్వోబీ అప్రోచ్ రోడ్డు పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. కొత్త ఆర్వోబీ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసిన సమయంలోనే ఆక్రమణల తొలగింపుపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టి ఉంటే, ఇప్పుడింత జాప్యం జరగకపోయేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వారికి ముందు చూపు లేకపోవడంతో రెండున్నరేళ్లయినా బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడం లేదు. దీంతో విశాఖ, విజయనగరం వైపు నుంచి చీపురుపల్లి మీదుగా రాజాం వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్వోబీ పనులు పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.



## ఇష్టారాజ్యంగా అక్రమ లేఅవుట్లు



**బద్వేలు, నవభూమి:-** గత వైసీపీ ప్రభుత్వంలో బద్వేలులో ఇష్టారాజ్యంగా అక్రమ లే అవుట్లు వెలిశాయి.. రియల్‌ఎస్టేట్ పేరుతో కొం దరు దందా సాగించారు. అనుమతులు లెక్క చేయకుండా లే అవుట్లు వేసి అక్రమమార్గంలో డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో యథేచ్ఛగా అక్రమ లే అవుట్లు వేశారు. ఇలాంటి వెంచర్లు, అక్రమాలపై కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే చర్యలకు ఉపక్రమించిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా వాటిపైచర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారన్న విమర్శ లున్నాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భూ ఆక్రమణలు, అక్ర మ లే అవుట్లపై చర్యలు ఉంటాయనుకున్నా ఆ స్థాయిలో అధికారులు ఆక్ర మణలపై చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తుండడంపై పలు విమర్శ లకు తావిస్తోంది. బద్వేలులో దాదాపు 70 ఎకరాలలో 16 అక్రమ లే అవుట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే వాటిపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. బద్వేలు పట్టణం రోజురోజుకు విస్తరిస్తోంది. మున్సిపాలిటీగా ఏర్పడినప్పటి నుంచి స్థలాలకు గిరాకీ ఏర్పడింది. ఈ నేప థ్యంలో బద్వేలు, గోపవరం మండలాలలో అక్రమంగా యథేచ్ఛగా ఇష్టాను రాజ్యంగా వెంచర్లు వేసినట్లు అధికారులు గుర్తించారు. ఇలాంటి వెంచర్లను పరిశీలిస్తే గోపవరం మండలం మడకలవా రిపల్లెలోని 795/2 సర్వేనెంబరు లో మూడు ఎకరాలలో అక్రమ లే అవుట్లు వెలిశాయి. బద్వేలు మండలం లోని 1156-1, 1156-2, 1156-3, 3.34 ఎకరాలు, అలాగే గుంతపల్లె మండ లంలోని సర్వే నెంబరు 614-1ఎ, 1బి, 1సి, 1డి, 1ఈ, 630, 631, 632, 633, 634, 635, 636, 637-1.24లతో పాటు చెన్నంపల్లెలోని 1580లో 16.5 ఎకరా లు, గుంతపల్లెలోని 628లో 2.48 ఎకరాలలో అనధికార లే అవుట్లు వెలిశాయి ఈ అక్రమ లే అవుట్లపై అధికారులు ఏవిధమైన చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే. అక్రమ లే అవుట్లపై చర్యలు తప్పవు అనధికార అక్రమ లే అవుట్లలో స్థలం లేదా ప్లాట్లు వేసినా చట్ట విరుద్ధమని వాటిపై చర్యలు తప్పవు. ప్లాట్ల అమ్మకం, కొనుగోలు వీలు లేకుండా రిజిస్ట్రేష న్లు చేయబడవు. ఎలాంటి భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయబడవని, అనధికారికంగా లే అవుట్లు వేసి అమ్మకాలు చేస్తే స్థల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

## పెన్నాలో జోరుగా నీళ్లు.. గ్రామాల్లో తప్పని నీటి కష్టాలు



**జమ్మలమడుగు, నవభూమి:-**పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తున్నా జమ్మలమడుగు పరిసర ప్రాంతాల గ్రా మాల ప్రజలకు తాగునీటి కష్టాలు తప్ప డంలేదు. గత 15 రోజుల నుంచి ఎగువ ప్రాంతంలో వర్షాలు అధికంగా కురిసి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి జీఎన్ఎస్ఎస్ కాలువ, ఆపై గండికోట ప్రాజెక్టు, అక్కడి నుంచి మైలవరం జలాశయం, పెన్నానదిలో వరద ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తోంది. జూన్, జూలై మాసాల్లో వర్షాలు లేక రైతులు, ప్రజలు వర్షం కోసం ఎదురుచూశారు. తర్వాత ఆగస్టు నెలలో ఆలస్యంగానైనా వర్షాలు బాగాపడడంతో మైలవరం జలాశయం నుంచి ప్రతిరోజు పది వేల క్యూసెక్కులకుపైగా వరద ప్రవాహం కొనసాగుతుంది. అయితే మైలవరం, వేపరాల దొమ్మరనంద్యాల, మోరగుడి, పొన్నతోట, గూడెం చెరువు, అంబవరం, గొరిగెనూరు, తదితర గ్రామాలకు మంచినీటి కోసం పెన్నానదిలో ఏర్పాటు చేసిన బోర్లకు వరద ప్రవాహంతో అధికారుల సూచనల మేరకు గ్రామ పంచాయతీల అధికారులు బోర్ల వద్ద పైపులు, విద్యుత వైర్లు తొలగించడంతోఆ గ్రామాలకు మంచినీటి సరఫరా ఆగిపోయింది. ప్రజలు సమీప పొలాల్లో బోర్ల వద్ద నీళ్లను తెచ్చుకుంటున్నారు. దొమ్మరనంద్యాల గ్రామంలో గ్రామ పంచాయతీవారు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నా అవి పూర్తిగా సరిపోవడంలేదని దీంతో తాగునీటికి తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పెన్నానదిలో వరద ప్రవాహం తగ్గే వరకు తాగు నీటి కష్టాలు తప్పవని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మైలవరం జలాశయం వద్ద నుంచి జమ్మలమడుగుపట్టణ ప్రాంతానికి మంచినీటి సరఫరా చేసే మున్సిపల్ ప్యూరిఫైడ్ వాటర్ ట్యాంకు నుంచి గ్రామాలకు తాగునీటిని సరఫరా చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా పెన్నానది వరద ప్రవాహంతో వేపరాల నుంచి జమ్మలమడుగు వెళ్లే రహదారులు కోతకు గురయ్యాయి. అలాగే దానవులపాడు వద్ద పెన్నానదిలో రోడ్డు కోతకు గురైంది.

## మున్నెల్లి రాజుపాలెంలో పరిశుభ్రతకు చర్యలు

**బి.కోడూరు, నవభూమి:-** మండల పరిధిలోని మున్నెల్లి రాజు పాలెం గ్రామం లోవైద్యా? దికారి వినీతకుమార్‌రా జు ఆధ్వర్యంల్వో వైద్యసి బ్బంది గ్రామంలో పర్య టించి పరిశుభ్రతపై చర్య లు చేపట్టారు. ప్రజలకు దోమలు వ్యాప్తి వల్ల విష జ్వరాలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో 'మురుగులో మున్నెల్లి రాజుపాలెం' అనే కథనం వెలువడింది. దీనిపై స్పందించిన వైద్యాధికారులు ఇంటింటికీ తిరిగి ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. స్థానిక సర్పంచ గురయ్య తన సిబ్బందితో వీధివీధినా బ్లీచింగ్ పౌడరు చల్లించారు. అబేట్ ద్రావణం మురుగునీటిలో పిచికారి చేయడం, గ్రామస్థులకు వివిధ రకాల వ్యా ధుల పట్ల అవగాహన కల్పించారు. అలాగే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. అయితే గ్రామంలో అధికారులు మురుగునీరు తొలగించే ప్రయ త్నం చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా ప్రజలు వైద్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూసర్‌వైజరు జానవిలియం, ఎంఎల్‌హెచ్‌పీ రాజేశ్వరి, ఏఎనఎం కుమారి, ఆశా కార్యకర్తలు, గ్రీన అంబాసిడర్లు పాల్గొన్నారు.

